# స్వరాష్ట్రంలో క్రీడాకారులకు ప్రోత్సాహం



డోర్నకల్ : ఎంపీడీవో కార్యాలయంలో జీపీలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంపీడీవో చలపతిరావు

- వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్
- పలు గ్రామాలకు చేరిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్

నర్సింహులపేట, అక్టోబర్ 4 : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసిందని వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్ అన్నారు. బుధవారం మండలంలోని 22 గ్రామాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆట వస్తువులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు అంతర్జాతీయంగా అడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న క్రీడా వస్తువులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంపీవో సోంలాల్, సర్పంచ్ రజిత, పంచాయతీ కార్యదర్శులు సాత్విక్, వినోద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ క్రీడాకారులను సర్కారు ప్రోత్సాహం

డోర్నకల్ : గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎంపీడీవో చలపతిరావు అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 30 జీపీలకు రూ.14 లక్షల విలువ గల 26 రకాల క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడా సామగ్రిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మీర్జా మున్వర్ భేగ్, సర్పంచ్‌లు గుగులోత్ శ్రీనివాస్, పాండూనాయక్, పగడాల అంజయ్య, సీతారామయ్య, గుగులోత్ సునీత, బజ్జూరి ప్రమీల, మంద వరలక్ష్మి, జేపీఎస్‌లు రమణమూర్తి, సంపత్, నరేశ్, సాయితేజ, అన్వర్, నాగయ్య పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ చంద్రమోహన్

## గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

**ఎంపీపీ చంద్రమోహన్ • సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

కేసముద్రం, అక్టోబర్ 4 : సీఎం కేసీఆర్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కృషి చేస్తుందని ఎంపీపీ ఓలం చంద్రమోహన్ అన్నారు. మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో సీడీఎఫ్ నిధుల ద్వారా మంజూరైన రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కరోనా వలన రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమాన్ని సీఎం కేసీఆర్ కొనసాగించారన్నారు. వ్యవసాయానికి 24 గంటలు, సాగు నీరు, పెట్టుబడికి రూ.10 వేలు అందించడం మూలంగా రైతులు సంతోషంగా వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. కాగా మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రాంబాయి అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను బుధవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ చంద్రమోహన్, పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ఎంపీటీసీ గుజ్జునూరి రాజు, బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి శ్రీనివాస్, బీరం రాంమోహన్‌రెడ్డి, యాకమల్లు, పనికర కొంరయ్య, ఏ ఉప్పల్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, అనిల్ సందీప్ పాల్గొన్నారు.



కబరస్తాన్ ప్రహరీకి శంకుస్థాపన చేస్తున్న కరుణాకర్‌రెడ్డి

## కబరస్తాన్ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

**సీడీఎఫ్ నుంచి రూ.5 లక్షల నిధుల కేటాయింపు**

మహబూబాబాద్, అక్టోబర్ 4 : కబరస్తాన్ ప్రహరీ, గేటు నిర్మాణానికి ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు సీడీఎఫ్ నుంచి రూ.5 లక్షల నిధులు కేటాయించినట్లు సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు కొండపల్లి కరుణాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రం శివారు గాంధీపురంనకు చెందిన కబరస్తాన్‌కు ప్రహరీ, గేటు నిర్మాణానికి కరుణాకర్ రెడ్డి, ముస్లింలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్సీ రవీందర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే యాకూబ్ పాషా, ఎస్కే గోరెమియా, ముస్లింలు పాల్గొన్నారు.

## మరిపెడలో

## నేడు ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటన

మరిపెడ, అక్టోబర్ 4: వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం గురువారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని తానంచర్ల గ్రామంలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్, కౌన్సిలర్ సుజాతా వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తానంచర్లతో పాటు మున్సిపల్ కేంద్రం నుంచి అబ్బాయిపాలెం వరకు తారురోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నట్లు వారు తెలిపారు. జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు.

## బీడు భూములను బంగారు నేలలుగా మార్చిన కేసీఆర్

- అపర భగీరథుడు సీఎం కేసీఆర్
- మాజీ ఎమ్మెల్సీ వెంకట్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ వెంకట్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, అక్టోబర్ 4: కేసీఆర్ పట్టుదలతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని... కోట్లాది రూపాయలు వెచ్చించి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి బీడుభూములను బంగారు నేలలుగా మార్చారని స్థానిక సంస్థల మాజీ ఎమ్మెల్సీ, స్వాతంత్ర్య సమరయోధుడు వెడవెల్లి వెంకట్‌రెడ్డి అన్నారు. సీరోలు మండల కేంద్రంలో రూ.కోటీ 43లక్షలతో మంజూరైన పీహెచ్‌సీ భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ సీఎం కేసీఆర్ పాలనను కొనియాడారు. రైతుబంధు, రైతుబీమాతో రైతులంతా సంతోషంగా ఉన్నారన్నారు. సీరోలు చెరువు కాల్వలు నీటితో నిండి ఉండడం సీఎం కేసీఆర్ చలువేనని అన్నారు. కాళేశ్వరం నీటితో కాల్వల ద్వారా సుదూరప్రాంతాలకు నీరు అందిస్తున్న భగీరథుడన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు. సీరోలు మండల ఏర్పాటు డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషి వలనే జరిగిందని ప్రజలకు వివరించారు. మనందరికీ అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యేకు మద్దతు ఇవ్వాలన్నారు. మండల ఏర్పాటు సమయంలో మనమంతా ఇచ్చిన మాట ప్రకారం...మండల ప్రజలంతా బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.

## యూత్ పార్లమెంట్‌కు హథీరామ్ నాయక్



గార్ల, అక్టోబర్ 4 : అంజనాపురం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు యూత్ పార్లమెంట్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 8,9,10న ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా సిటిజన్ పార్లమెంట్ ఇండి యా గ్రూపు వారు నిర్వహిస్తున్న కార్యక్రమానికి యూత్ పార్లమెంట్‌గా హథీరామ్ నాయక్ వ్యవహరిస్తారు. గ్రామస్తులు హథీరామ్ నాయక్‌ను అభినందించారు.



గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ చైతన్య

## గున్నెపల్లిలో వైద్య శిబిరం

దంతాలపల్లి, అక్టోబర్ 4 : మండలంలోని గున్నెపల్లిలో బుధవారం దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ చైతన్య ప్రజలకు వైద్య పరీక్ష చేసి మందులు అందజేశారు. గ్రామంలోని 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటనారాయణ, పల్లె దవాఖాన డాక్టర్ అనూష, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎం జముల, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

పెద్దవంగర, అక్టోబర్ 4: ప్రతి విద్యార్థిపై శ్రద్ధ ఎంతో అవసరమని కాంప్లెక్స్ హెచ్‌ఎం బీ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ఉప్పరగూడెంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను బుధవారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు పెంపొందేలా ప్రతి విద్యార్థిపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు నరేందర్‌రెడ్డి, రాజేందర్, ఉపాధ్యాయులు, సీఆర్పీ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్

## 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి

కేసముద్రం, అక్టోబర్ 4 : తపాలా కార్యాలయంలో పని చేసే బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని జీడీఎస్ డబ్ల్యూ జిల్లా ఆర్గనైజర్ పింగిళి మల్లయ్య డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని తపాల కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు కల్పించాలని, గ్రూపు ఇన్సురెన్స్ రూ.5 లక్షలకు పెంచాలని కోరారు. కమలేశ్ చంద్ర కమిటీ సిఫారసులను అమలు, తాత్కలిక పెన్షన్, ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాధవి, మొయినుద్దీన్, శ్రీనివాస్, సుమన్, సుధాకర్, కమల్, సలీం, సుల్తానా, రజిత తదితరులు పాల్గొన్నారు.



తపాలా కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

# పోస్టాఫీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**పోస్టల్ సూపరింటెండెంట్ నర్సింహస్వామి**

నర్సింహులపేట, అక్టోబర్ 4 : పోస్టాఫీస్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోస్టల్ సూపరింటెండెంట్ నర్సింహస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సబ్ పోస్టాఫీస్ సర్పంచ్ వేముల రజితారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ150 ఏళ్ల చరిత్ర కలిగిన పోస్టల్ వ్యవస్థలో ఇన్సురెన్స్, నెలవారీగా ఆర్డీలు, సేవింగ్‌తో పాటు 280 రకాల సేవలు ఉన్నాయని తెలిపారు. ఇన్సురెన్స్‌లో ఎలాంటి కమిషన్ లేకుండా ఖాతదారుడికి 100 శాతం లబ్ధి చేకూరుతుందన్నారు. ఎంపీ మాలోత్ కవిత సహకారంతో మండల కేంద్రానికి సబ్ పోస్టాఫీస్ ఏర్పాటైందని పేర్కొన్నారు. ఈ సబ్ పోస్టాఫీస్ పరిధిలో కొమ్ములవంచ, జయపురం, ముంగిమడుగు, వంతడపల, పెద్దనాగారం, మరిపెడ మండల రాంపురం, చిల్లంచర్ల, ఎల్లంపేట, చిన్నగూడురు మండలంలోని ఉగ్గంపల్లి గ్రామాలకు పోస్టల్ సేవలు అందుతాయని తెలిపారు. పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సైదా, ఎంపీవో సోంలాల్, దేవస్థాన కమిటీ చైర్మన్ రమేశ్, పశు వైద్యాధికారి సౌమ్య, ఏపీవో భూపాల్‌రెడ్డి, సబ్ పోస్టల్ సుధాకర్, ఉప సర్పంచ్ నాగన్న, జేపీఎస్ ఉపేందర్‌రెడ్డి, సిబ్బంది అనూష పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ ఎస్పీఎం నర్సింహస్వామి